## క్లుప్తంగా

### మినీ ట్యాంకుబండ్ పరిశుభ్రంగా ఉంచాలి



చెరువులో చెత్త, చెదారం తొలగిస్తున్న కమిషనర్ వెంకటేశ్, ఇతర అధికారులు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ఎల్లమ్మగుండమ్మ చెరువుపై ఏర్పాటు చేసిన మినీ ట్యాంకు బండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బందితో కలిసి శనివారం ట్యాంకుబండు శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### హైస్కూల్‌లో గోరింటాకు సంబరాలు



రామగుండం: పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గోరింటాకు సంబరాలు శనివారం కోలహాలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం అజ్మీరా శారద గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు వివరించారు.

### తబితా ఆశ్రమానికి రూ.50వేలు అందజేత



చెక్కు అందజేస్తున్న క్రాంతికుమార్

రామగుండం: పట్టణంలోని తబితా ఆశ్రమంలో గోదావరిఖనికి చెందిన పూలవేణి క్రాంతికుమార్-అనిత దంపతుల కుమార్తె మహాలక్ష్మి జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు నూతన వస్త్రాలు, భోజనం అందించారు. కూతురు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఆశ్రమ అభివృద్ధి నిమిత్తం క్రాంతికుమార్ రూ.50వేల చెక్కును ఆశ్రమ నిర్వాహకుడు వీరేందర్‌నాయక్‌కు అందజేశారు. సామాజిక కార్యకర్త మద్దెల దినేశ్, చిన్నారులు ఉన్నారు.

### జనావాసాల్లోకి జాతీయ పక్షి



ఫారెస్ట్ అధికారులకు అప్పగిస్తున్న స్థానికులు

యైటింక్లయిన్‌కాలనీ: కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ అల్లూరు గ్రామంలోకి శనివారం జాతీయ పక్షి నెమలి వచ్చింది. కుక్కలు తరుముకుంటూ రాగా గమనించిన స్థానికులు కుక్కలను తరిమికొట్టి నెమలిని కాపాడారు. వెంటనే గోదావరిఖని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. టూటౌన్ సీఐ ప్రసాద్‌రావు స్పందించి మంథని ఫారెస్ట్ ఆఫీసర్‌కు సమాచారం ఇచ్చారు. ఫారెస్ట్ బీట్ అధికారులు ప్రదీప్, పవన్ రాగా వారికి స్థానికులు నెమలిని అప్పజెప్పారు.

### 'మదర్‌థెరిస్సా'లో ముగిసిన క్యాంపస్ డ్రైవ్



నియామక పత్రాలు అందిస్తున్న ప్రిన్సిపాల్, కంపెనీ ప్రతినిధులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 118మందికి ఉద్యోగాలు దక్కాయి. ప్రముఖ కంపెనీలు ముత్తూట్ ఫైనాన్స్, టాటా టెలీసర్వీసెస్, టీంలీస్, జెన్ టెక్నాలజీస్, ప్రీమియర్ ఎనర్జీ తదితర కంపనీల ప్రతినిధులు శనివారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ సాయంత్రం ముగిసింది. ఈ ప్లేస్‌మెంట్‌కు 200మంది వరకు హాజరయ్యారు. వారిలో 118 మందికి ఉద్యోగాలు దక్కాయని ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఏవో పవన్ కుమార్ తెలిపారు. ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు ఉన్నారు.

**శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి**

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాలలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి శనివారం నిర్వహించారు. మై భారత్ శ్రీవివేకానంద యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీ, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

### దర్జాగా నాలాపై..



పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయానికి సమీపంలో పట్టణం నడిబొడ్డున డ్రైనేజీపై జనరేటర్ పెట్టినా అడిగే వారు లేరంటూ, పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదంటూ వాపోతున్నారు కాలనీవాసులు. నాలాలను, డ్రైనేజీలపై చిరువ్యాపారాలు ఆక్రమించినా అధికారులకు కానరావడం లేదంటూ ప్రశ్నిస్తున్నారు. పట్టణంలో కమాన్ నుంచి పోలీస్‌స్టేషన్ వెళ్లే దారిలో గాంధీ విగ్రహం ఎదురుగా ఓ ప్రయివేటు ఆసుపత్రి యాజమాన్యం ఇలా డ్రైన్‌పై కరెంట్ జనరేటర్ పెట్టి 'సాక్షి'కి కనిపించింది. సంబంధిత మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి



### శిథిలావస్థ భవనాన్ని కూల్చివేయాలి

మంథనిరూరల్: మంథని మండలం గుంజపడుగు ప్రాథమిక పాఠశాలలో శిథిలావస్థకు చేరిన పురాతన భవనంతో ప్రమాదం పొంచి ఉంది. సగం కూలిపోయిన ఈ భవనం ఎప్పుడు కూలుపోతుందో తెలియని స్థితిలో ఉంది. నిత్యం పాఠశాల విద్యార్థులు ఆ భవనం సమీపంలోనే ఆడుకుంటారు. ఆ భవనం ఎప్పుడు కూలుపోతుందోనని ఇటు ఉపాధ్యాయులు, అటు తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు పరిశీలించి ప్రమాదకరంగా మారిన పాఠశాల భవనాన్ని కూల్చివేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



కమాన్‌పూర్: మండలంలోని గుండారం రైతువేదికకు వెళ్లే దారిలో మూలమలుపు వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. మూలమలుపు వద్ద ఉండడంతో అధికారులు రైతువేదికకు వెళ్లడానికి, రైతులు తమ పంట పొలాలకు వెళ్లాలంటే ట్రాన్స్‌ఫార్మర్ ట్రాక్టర్లకు తగుతుందని భయపడుతున్నారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే ట్రాన్స్‌ఫార్మర్‌ను మరోచోట ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

## సమ్మె విజయవంతం కోసం భారీ బైక్‌ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

గోదావరిఖని: దేశవ్యాప్తంగా ఈనెల 9న నిర్వహించే సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలని శనివారం స్థానిక సీఐటీయూ యూనియన్ కార్యాలయం నుంచి ప్రధాన వీధుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ నాయకులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, ఆసరి మహేశ్, అనబోయిన శంకరన్న, పుప్పాల శ్రీనివాసరావు, పెండెం సమ్మయ్య, నంది నారాయణ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

కాల్వశ్రీరాంపూర్: దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు కోరారు. దేశవ్యాప్త సమ్మె కరపత్రాలను శనివారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. సమ్మెలో అన్నిరంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు అంబాల లక్ష్మన్, నెల్లి కొమురయ్య, మహేశ్, భాస్కర్, పాల అంజయ్య, ప్రేమ్‌కుమార్, మధునయ్య పాల్గొన్నారు.

**సార్వత్రిక సమ్మెకు సహకరించాలి**

రామగిరి: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల రద్దు కోసం ఈ నెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు కాంట్రాక్టు కార్మికులు సహకరించాలని సింగరేణి యూనియన్స్ జేఏసీ కన్వీనర్ కోట రవీందర్‌రెడ్డి కోరారు. ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–2 ఓబీ కంపెనీలో శనివారం కాంట్రాక్టు కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. జేఏసీ నాయకులు వైవి రావు, నాగెల్లి సాంబయ్య, కుమార్, సత్రం సమ్మయ్య, రామిండ్ల మనోహర్, బుద్దె సదానందం, కోలా అనిల్, అడ్డూరి రాజయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందన



అభినందిస్తున్న ప్రిన్సిపాల్ కృష్ణప్రియ

సుల్తానాబాద్: ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ తెలిపారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో సంప్రీత్ 60మీటర్లలో గోల్డ్‌మెడల్, లాంగ్ జంప్‌లో గోల్డ్ మెడల్, హర్షవర్ధన్ 60 మీటర్లలో గోల్డ్ మెడల్, లాంగ్ జంప్, గోల్డ్ మెడల్, 600 మీటర్లలో గోల్డ్ మెడల్, గగన్ 60 మీటర్లలో సిల్వర్ మెడల్, లాంగ్ జంప్‌లో సిల్వర్ మెడల్ సాధించారు. బాలికల విభాగంలో శ్రీనిధి 60 మీటర్లలో సిల్వర్ మెడల్, 600 మీటర్ల బ్రాంచ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. హన్మకొండలో 6న జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీశ్, మమత పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

**• విద్యార్థులను అన్నిరంగాల్లో ప్రోత్సహించాలి**

సుల్తానాబాద్: పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయని అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో ధ్రువ, లక్ష్య, సరస్, తేజస్ గ్రూపులకు శనివారం హౌస్ ఎలక్షన్స్ నిర్వహించారు. పోటీల్లో నిలబడ్డ విద్యార్థులు తమకు ఓటు వేయాలని అభ్యర్థించారు. విద్యార్థులు తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు.

**• సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి**

సుల్తానాబాద్: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేశ్ ఆదేశించారు. పట్టణంలో శనివారం ప్రజలకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రోడ్లపై చెత్త వేస్తే జరిమానా విధించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, వార్డు ఆఫీసర్ వినాయక్, సిబ్బంది శ్రావణ్ కుమార్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

**• మత్తు పదార్థాలకు బానిస కావొద్దు**

పాలకుర్తి: డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని, వాటికి దూరంగా ఉండాలని బసంత్‌నగర్ ఎస్సై స్వామి అన్నారు. బసంత్‌నగర్‌లో పోలీసుల ఆధ్వర్యంలో శనివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మత్తు పదార్థాల నియంత్రణపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సైబర్ మోసాలకు గురైతే 1930 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఈవ్‌టీజింగ్ పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలుంటాయని పేర్కొన్నారు.

**• నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియామకం**

రామగుండం: అంబేద్కర్ యువజన సంఘం రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జిగా పట్టణానికి చెందిన కుక్క గంగాప్రసాద్‌ను నియమించారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి మాటూరి రత్నం శనివారం నియామకపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శిని గంగాప్రసాద్ సత్కరించారు. ఆరుముళ్ల కనకపాల్, ఈదునూరి సదానందం, రాజేశం, బుసిపాక గంగారాం ఉన్నారు.

**• గ్రామాల్లో ఈజీఎస్ గ్రామసభలు**

ఎలిగేడు: మండలంలోని బుర్హాన్‌మియాపేట, సుల్తాన్‌పూర్, నర్సాపూర్, ర్యాకల్‌దేవుపల్లి గ్రామాల్లో శనివారం అధికారులు ఈజీఎస్ గ్రామసభలు నిర్వహించారు. ఈనెల 06న లాలపల్లి, ధూళికట, 8న ముప్పిరితోట, నారాయణపల్లి, రాములపల్లి, లోకపేట, 9న ఎలిగేడు, శివపల్లి గ్రామాల్లో గ్రామసభలు జరుగుతాయని, 10న ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తామని ఏపీవో సదానందం పేర్కొన్నారు. ఈ గ్రామసభల్లో ఏడాదిగా ఉపాధిహామీలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేసి గ్రామసభల్లో చదివి వినిపించారు. ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో కిరణ్, ఏపీవో సదానందం, టీఏ రంజిత్, మాణిక్యం, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**• మోదీ పాలనతోనే వికసిత్ భారత్**

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని బండారికుంట శక్తి కేంద్ర పరిధిలో శనివారం వికసిత్‌భారత్ రచ్చబండ కార్యక్రమాన్ని బీజేపీ పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేశ్ అధ్యక్షతన నిర్వహించారు. నీతివంతమైన పాలనను అందిస్తున్న పీఎం మోదీ పాలనకు ప్రజామోదం ఉందన్నారు. నాయకులు కావేటి రాజగోపాల్, వేల్పుల రమేశ్, కారెంగుల శ్రీనివాస్, ఉప్పుకిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, సతీశ్, సోడాబాబు, సురేందర్, కుమార్, సంపత్, సతీశ్, రాజు, శ్రీధర్, హరీశ్, వినోద్, అంజి, శివ, సాయి పాల్గొన్నారు.

**• ట్రాన్స్‌ఫార్మర్ తీగ చోరీకి యత్నం**

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం నిట్టూరు–తుర్కలమద్దికుంట ప్రధాన మార్గంలో వ్యవసాయ అవసరాల కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టిన గుర్తుతెలియని వ్యక్తులు రాగితీగను ఎత్తుకెళ్లేందుకు విఫలయత్నం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి వెళ్లిపోయారు. ఈ విషయమై బొంపల్లి ట్రాన్స్‌కో ఏఈ రవిచంద్ర రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**• ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి**

సుల్తానాబాద్: ఆలయాలు, ఆలయాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు యాదవ్ అన్నారు. పోచమ్మ ఆలయం వద్ద అపరిశుభ్రంగా ఉండడంతో శనివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు.

**• క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి**

ముత్తారం: మండలంలోని మైదంబండ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. కరీంనగర్‌లోని ఓ ప్రయివేట్ అస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు కోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని శనివారం సంబంధిత డాక్టర్లతో ఫోన్‌లో మాట్లాడినట్లు మంత్రి తెలిపారు. సమయం లేకపోవడంతో ఆస్పత్రికి వెళ్లలేకపోయాయని, బాధితులను పరామర్శించి వారి వైద్యం వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందంను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు బాధితులను సదానందం పరామర్శించారు.

**• అమ్మపేరిట మొక్కలు నాటిన బీజేపీ నేతలు**

పెద్దపల్లిరూరల్: ప్రకృతిని పరిరక్షించేందుకు అమ్మపేరిట ఒక మొక్క నాటాలంటూ ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు పెద్దపల్లి మండలం సబ్బితంలో శనివారం బీజేపీ నేతలు మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. మండల అధ్యక్షుడు వేల్పుల రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు తంగెడ రాజేశ్వర్‌రావు, రాకేశ్, శివయ్య, సదానందం, సతీశ్, లక్ష్మి, రాజేంద్రప్రసాద్, ఉమేశ్, రేండ్ల వేణు, శ్రీనివాస్, నవీన్, శ్రీనాథ్, మహేశ్, గణేశ్ పాల్గొన్నారు.

## కృష్ణమూర్తి ఆశయ సాధనకు పనిచేయాలి



నివాళి అర్పిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

సుల్తానాబాద్: సీనియర్ న్యాయవాది కృష్ణమూర్తి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండల కేంద్రంలో ఇటీవల గుండెపోటుతో న్యాయవాది కృష్ణమూర్తి మృతి చెందారు. కాగా వారి కుటుంబ సభ్యులను మంత్రి, ఎమ్మెల్యే శనివారం పరామర్శించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, నాయకులు సత్యనారాయణరావు, ప్రేమ్‌చందర్‌రావు, దామోదర్‌రావు, వలస నిలయ్య, అమిరిశెట్టి తిరుపతి, బుర్ర శ్రీనివాస్, న్యాయవాదులు రవీందర్, శివ ఉన్నారు.

## విధి నిర్వహణలో బదిలీలు సహజం

రామగిరి: విధి నిర్వహణలో ప్రతీ ఉద్యోగికి బదిలీలు సహజమని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. ఆర్జీ–3 ఏరియాలో సీనియర్ ఫారెస్ట్ అధికారిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై మణుగూర్‌కు వెళ్తున్న బి.కళ్యాణ్‌ను శనివారం సన్మానించారు. ఎస్‌వోటూ జీఎం ఎం.రామ్మోహన్, ప్రాజెక్టు అధికారి జె.రాజశేఖర్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వరరావు, చంద్రశేఖర్, బి.సుదర్శనం, జనార్దన్ రెడ్డి, ఐలయ్య, రాజేశ్వరి పాల్గొన్నారు.

**పారామెడికల్ సిబ్బందికి క్యాడర్ స్కీం అమలు చేయాలి**

గోదావరిఖని: సింగరేణిలో పనిచేస్తున్న పారామెడికల్ సిబ్బందికి క్యాడర్ స్కీం అమలు చేయాలని కోరారు. సింగరేణి ఏరియా ఆసుపత్రి ఏసీఎంవోకు శనివారం వినతిపత్రం అందజేశారు. వార్డ్ అసిస్టెంట్లకు హెచ్‌గ్రేడ్ ఇవ్వడంతో ఆర్థికంగా నష్టపోతున్నామని, కోల్ ఇండియాలో ఇదే డిజిగ్నేషన్‌కు గ్రేడ్ ఈ ఇస్తున్నారన్నారు. సింగరేణిలో గ్రేడ్ ఈ చేరుకోవడానికి దాదాపు 20 ఏళ్లు పడుతుందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఏసీఎంవో డాక్టర్ అంబిక ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. హాస్పిటల్ సిబ్బంది దాసరి అనిల్, సంతోష్, భాస్కర్ పాల్గొన్నారు.

**శిథిలావస్థకు చేరిన క్వార్టర్లకు మరమ్మతు చేయండి**

రామగిరి: మండలంలోని సెంటినరికాలనీలో శిథిలావస్థలో ఉన్న టీ2 క్వార్టర్లకు మరమ్మతు చేయించాలని శనివారం ఆర్జీ–3 జీఎం నరేంద్ర సధాకర్‌రావుకు పన్నూర్ మాజీ ఎంపీటీసీ చిందం మహేశ్ వినతిపత్రం అందజేశారు. స్పందించిన జీఎం క్వార్టర్లకు అవసరమైన మరమ్మతు చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించడంతో పాటు వేగవంతంగా పనులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మొహర్రం వేడుకలకు ముస్తాబైన వీర్లపల్లి దర్గా



ఫెర్టిలైజర్‌సిటీ: కులమతాలకు అతీతంగా జరుపుకునే మొహర్రం వేడుకలకు కార్పొరేషన్ 21వ డివిజన్ వీర్లపల్లి దర్గాను విద్యుత్ దీపాలతో అలంకరించారు. వీర్లపల్లిలో 106ఏళ్లుగా పీరీలు ఊరేగిస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు దర్గాలో మొక్కులు చెల్లిస్తారు. గ్రామంలో ఏడుతరాలుగా వంశపారంపర్యంగా ఒకే కుటుంబానికి చెందిన వారు ఈ పీరీలు, దర్గాను కొనసాగిస్తున్నారు.

## ఓటరు జాబితాలో తప్పులు ఉండొద్దు



శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవో సురేశ్

రామగిరి: ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు ఉండొద్దని మంథని ఆర్డీవో సురేశ్ అన్నారు. మండలంలోని రత్నాపూర్ రైతువేదికలో శనివారం బీఎల్‌వోలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. 18ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలని, చనిపోయిన, షిఫ్టింగ్ అయిన వారిని ఓటరు జాబితా నుంచి తొలగించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే చేస్తూ మొబైల్ యాప్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. తహసీల్దార్ పి.సుమన్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## సింగరేణి వార్తలు

### ప్రాజెక్ట్ రిపోర్టులను త్వరగా పూర్తి చేయాలి



మ్యాప్ పరిశీలిస్తున్న డైరెక్టర్ సత్యనారాయణ

గోదావరిఖని: సింగరేణి రామగుండం ఆర్జీ–1 పరిధిలోని మేడిపల్లి ఓసీపీలో ఏర్పాటు చేయబోతున్న పంప్డ్ స్టోరేజీ ప్లాంట్‌ను సింగరేణి ఈఅండ్‌ఎం డైరెక్టర్ సత్యనారాయణ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి మ్యాప్‌ను పరిశీలించారు. త్వరలో చేపట్టాల్సిన పనులపై అధికారులతో చర్చించారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రాజెక్ట్ రిపోర్ట్‌లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్, విండ్ ఎనర్జీతో పాటు మూతబడిన ఉపరితల గనులలో పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్‌ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుందన్నారు. నూతన టెక్నాలజీతో పోటీపడుతూ దేశంలోనే ఉత్తమ సంస్థగా సింగరేణి నిలుస్తుందన్నారు. ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్, ఎస్‌వోటూ జీఎం ఆంజనేయ ప్రసాద్, పి.రమేశ్, మురళీధర్, విశ్వనాథ్, ప్రభాకర్, శ్రీనివాస్ ఏరియా వర్క్‌షాప్ డీజీఎం జితేందర్ సింగ్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి పాల్గొన్నారు.

**నూతన పార్కు పనులు ప్రారంభం**

గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియా సింగరేణి సివిల్ డిపార్ట్‌మెంట్ వద్ద ఏర్పాటు చేసిన పార్క్‌లో ఈఅండ్‌ఎం డైరెక్టర్ సత్యనారాయణ శనివారం మొక్క నాటారు. నూతన పార్క్ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో మొక్కలు నాటి నూతన పార్కు పనులను ప్రారంభించారు. రూ.5లక్షల వ్యయంతో మొక్కలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్‌వోటూ జీఎం ఆంజనేయప్రసాద్, ఫారెస్ట్ డీజీఎం కర్ణ, వసంత్‌కుమార్, వీరారెడ్డి పాల్గొన్నారు.

### సింగరేణి ఉపాధ్యాయులకు సీబీఎస్‌ఈపై శిక్షణ

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ సెక్టార్–3 సింగరేణి పాఠశాలలో ఉపాధ్యాయులకు సీబీఎస్‌ఈ సిలబస్ బోధనపై ప్రత్యేక శిక్షణ తరగతులను ఆర్జీ–2 డీజీఎం పర్సనల్ అండ్ అధికార ప్రతినిధి, పాఠశాల కరస్పాండెంట్ అరవింద్ శనివారం స్థానిక ఎస్‌సీవో క్లబ్ ఆవరణలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు సంస్థ కట్టుబడి ఉందన్నారు. రెండురోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులతో టీచర్లు బోధన పద్ధతులను మెరుగు పర్చుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. సీబీఎస్‌ఈ సిలబస్‌పై అధికారులు డాక్టర్ జయశ్రీనాయక్, అనుపమదేవి అవగాహన కల్పించారు.

### ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ వినియోగించుకోవాలి



సర్టిఫికెట్స్ పొందిన అభ్యర్థులతో జీఎంలు సుధాకర్‌రావు, నాగేశ్వరరావు

రామగిరి: సింగరేణి సంస్థ సీఎస్సార్ ఆధ్వర్యంలో ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల్లో నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొలిపాక నాగేశ్వరరావు సూచించారు. స్థానిక వీటీసీలోని స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో 30మందికి రెండువారాల పాటు నిర్వహించిన ఉచిత సోలార్ టెక్నీషియన్ శిక్షణ ముగింపు తరగతులకు శనివారం ఆయన హాజరయ్యారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఎస్‌వోటూ జీఎం బండి సత్యనారాయణ, ఎంవీటీసీ మేనేజర్ సుజిత్, డీవైఎస్‌ఈ శ్రీనివాస్, శిక్షకులు తేజావత్ అశోక్ పాల్గొన్నారు.

### కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

గోదావరిఖని: కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్రం ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, సదానందం, వడ్డేపల్లి శంకర్, మెండె శ్రీనివాస్, కట్ట విశ్వనాథం డిమాండ్ చేశారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలన్నారు. ఆర్జీ–1 ఏరియాలోని జీడీకే –1వ గనిపై శనివారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయకులు కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోషం, రామ్మూర్తి, అశోక్, శ్రీనివాస్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

**బీజేపీ పట్టణ, మండల కమిటీలు ఖరారు**

పెద్దపల్లిరూరల్: బీజేపీ పట్టణ కమిటీ ఖరారు చేసినట్టు పార్టీ పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేశ్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా పిట్ట వినయ్, బూతగడ్డ సారయ్య, బాలసాని శ్రీనివాస్, బొడ్డుపల్లి కుమార్‌ను నియమించామన్నారు. అలాగే ప్రధాన కార్యదర్శులుగా గుడ్ల సతీశ్, సురేందర్, కార్యదర్శులుగా బూతగడ్డ రాజు, పోగుల రాజు, కొంతం మల్లీశ్వరి, బొంకూరి సాగర్, కోశాధికారిగా గదాసి సతీశ్‌తో పాటు 34మంది కార్యవర్గ సభ్యులు నియమితులైనట్టు పేర్కొన్నారు.

**బీజేపీ మండల కార్యవర్గం..**

పెద్దపల్లిరూరల్: బీజేపీ పెద్దపల్లి మండల కార్యవర్గాన్ని ఖరారు చేసినట్టు పార్టీ మండల అధ్యక్షుడు వేల్పుల రమేశ్ శనివారం తెలిపారు. కాగా మండల ఉపాధ్యక్షులుగా సబ్బు మల్లయ్య, మేడగోని సదయ్య, శిరిశెట్టి కృష్ణమోహన్, నాంసాని రాజయ్య నియమితులయ్యారని పేర్కొన్నారు. అలాగే ప్రధాన కార్యదర్శులుగా పడాల శ్రీధర్, మామిడి ఉమేశ్, కార్యదర్శులుగా ఇల్లందుల అంజిబాబు, రెడ్డి శ్రీకాంత్, శిలారపు మహేశ్, బానవత్ సరిత, కోశాధికారిగా ఉపేందర్‌ను నియమించినట్టు రమేశ్ వివరించారు.

### పేద విద్యార్థికి వైద్యుడి చేయూత



చెక్కు అందిస్తున్న ట్రస్టు నాయకులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటి సీబీఎస్‌ఈ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పులి అభిరాం ఫీజుకు అవసరమైన రూ.1,20,000 హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ మందల గోకుల్‌రెడ్డి అందించి చేయూతనిచ్చారు. మందల లక్ష్మి ద్వారా విద్యార్థి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న యాదవ చారిటబుల్ ట్రస్టు నాయకులు వైద్యుడు గోకుల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. ఆయన అందించిన చెక్కును శనివారం యాదవచారిటబుల్ ట్రస్టు నాయకులు తిరుపతి, మల్లేశం, పర్వతాలు, నాగరాజు ట్రినిటి పాఠశాల ప్రిన్సిపాల్‌కు అందజేశారు.